సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,20 అక్టోబర్ 2024



## ఆదిత్య డిగ్రీ కళాశాలలో అమెరికా విద్యా, ఉద్యోగ అవకాశాలపై సదస్సు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో యూఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. విద్యార్థులకు విదేశీ చదువుల ప్రాముఖ్యత మరియు ఉద్యోగ అవకాశాల పై అవగాహన కలిగించే ఉద్దేశంతో ఆదిత్య డిగ్రీ కళాశాలలో " అమెరికా విద్య ఉద్యోగ అవకాశాలపై సదస్సు" జరిగింది. అమెరికాలో గల వివిధ విశ్వవిద్యాలయాల నుండి వివిధ ప్రతినిధులు డైరెక్టర్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో విచ్చేసి ఆదిత్య డిగ్రీ విద్యార్థులతో వివిధ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు మరియు కెరీర్ అవకాశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ విద్య గురించి, విదేశాల్లో ఉద్యోగావకాశాలపై అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికంగా అభివృద్ధి చెందాలని , నేటి విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. విదేశీ విద్యా మరియు ఉద్యోగ అవకాశాలపై జరిగిన సదస్సులో ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు మాట్లాడిన అంశాలను విద్యార్థులు తెలుసుకొని తమకు ప్రయోజనకరంగా మలుచుకోవాలని అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ విఎస్ఎన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొబ్బరి,ఆక్వా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

**- ఉచిత ఇసుక అమలకు సిద్ధపడాలి..**
**- గ్రామాల్లో జీవనోపాధి పెంచాలి**
**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న కోనసీమ జిల్లాలో కొబ్బరి,ఆక్వా విలువ ఆధారిత స్వయం ఉపాధి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపనకు ప్రాధాన్యతనిస్తూ ఆ దిశగా అధికారులు మరింతగా ఔత్సాహిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నందు జాతీయ గ్రామీణ జీవనోపాదుల కమిటీ పర్యటనలో గుర్తించిన అంశాలు,ఉచిత ఇసుక పాలసీ పూర్తిస్థాయి సన్నద్ధత అంశాలపై సంబంధిత అధికా రులతో క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొబ్బరి,ఆక్వారంగ విలువ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు మరింత చొరవ చూపి స్థానిక ప్రజానీకానికి జీవనోపాదులు పెంపొందించాలని ఆదేశించారు. వివిధ రకాల పథకాల ద్వారా యూనిట్లు గ్రౌండింగ్ కు రాయితీతో కూడిన రుణాల కల్పన ద్వారా ఈ ప్రాంత సామాజిక అభివృద్ధికి యితోదికంగా సహాయ పడాలన్నారు. జిల్లాలో చిన్నతరహా ఆహార పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని,అదే విధంగా వివిధ కేంద్ర,రాష్ట్ర స్కీములు నేడు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వారా జీవనోపాదుల పెంపుదలకు జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ,పరిశ్రమల కేంద్రం,బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించాలని సూచించారు. ఇటీవల కొత్తపేట,కపిలేశ్వరపురం, కాట్రేనికోన, ఐ.గంగవరం మండలాల్లోని 10 గ్రామ పంచాయతీలైన అవిడి,గంటి, మోడేకుర్రు, కోటిపల్లి, ఊడిమూడి,తాతపూడి, నేలటూరు,బంటుమిల్లి, చెయ్యేరు, పేకేరులలో జాతీయ గ్రామీణ జీవనోపాదుల కమిటీ విస్తృతంగా పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా జీవనోపాదుల పెంపుదల అంశాలపై పర్యవేక్షించారన్నారు. స్వయం సహాయక సంఘాలు చేపట్టిన చిన్న తరహా పరిశ్రమలు జిల్లా నీటి యజమాన్య సంస్థ ద్వారా చేపడుతున్న నరేగా పనులు గృహ నిర్మాణాలను కమిటీ క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసిందని ఆయన తెలిపారు. స్వయం సహాయక సంఘాల వ్యక్తిగత కార్యకలాపాలు స్థాపన నిర్వహణ తీరును

ఈ కమిటీ అభినందించిందని తెలిపిందన్నారు. సహాయక సంఘాలకు సంబంధించి బ్యాంకులలో పొదుపు చేసిన నిధులు విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సంఘాలు కోరుతున్నట్లు కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ వారికి తెలిపారు. అనంతరం జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులతో ఇసుక రీచ్ లలో పూర్తిగా నీరు తగ్గిన వెంటనే ఇసుక తవ్వకాలకు సర్వసన్నం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణ రంగాల డిమాండ్ కు అనుగుణంగా ఇసుక సరఫరాకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ లోపుగా వాహనాలు ఏర్పాటు మానవ వనరులు,మ్యాప్ల రూపకల్పన, అప్రోచ్ రోడ్లు తదితర అంశాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి అన్ని విధాలుగా ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు కు సిద్ధపడాలని ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి,ఆర్డీవో శ్రీకర్,డిఆర్డీఏ పి.డి డాక్టర్ శివశంకర్ ప్రసాద్,జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో రెవెన్యూ సదస్సు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆత్రేయపురంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుండగా జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ టి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులు భూ సమస్యల పరిష్కారానికి ఈ-సర్వే కోసం 16 అర్జీలు వచ్చాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 రోజుల్లో ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తామని తాసిల్దార్ రాజేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో డివిజనల్ సర్వే అధికారి, ఆత్రేయపురం ఏఎస్ఓ రెవెన్యూ సిబ్బంది మరియు సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు సర్వ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని ఊబలంక ఇసుక రీచును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నీరు తగ్గిన పిదప ఇసుక తవ్వకాలకు చర్యలు చేపడుతూ పారదర్శకంగా ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలని ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లభ్యత, వాహనాలు సరఫరా ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో ఇసుక బుకింగ్ వాహనాల బుకింగ్ ప్రక్రియలపై ఇసుక రీచ్ నిర్వహణ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. అన్ని అంశాలపై పూర్తిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రక్రియను ఎటువంటి అపోహలకు తావు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారు లదేనన్నారు. ఇసుక రీచ్ సరిహద్దులను మ్యాపులు ఆధారంగా ఆయన గుర్తించి ఇసుక ర్యాంపు నిర్వహణపై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్, రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

**- ఎస్సై వి.మౌనిక**



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** దీపావళికి విక్రయించే బాణా సంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, పెద్దాపురం ఎస్సై వి.మౌనిక అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మౌనిక మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా బాణాసంచా నిల్వ చేసినా, తయారుచేసినా చర్యలు తీసుకుంటామన్నారు. బాణాసంచా తయారుచేసేవారు ఖచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిస రిగా ఉండాలని, నివాస గృహాల మధ్య, రద్దీ ప్రాంతాలలో దుకాణాలు పెట్టరాద న్నారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, పొల్యూషన్ శాఖలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా షాపులు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై మౌనిక తెలిపారు.

## బాలల సంక్షేమానికి కలసికట్టుగా పనిచేయాలి

**- ఆర్డీఓ శ్రీరమణి, ఐసిడిఎస్ పిడి ప్రవీణ**



**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్ :** శనివారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, అలాగే నిర్మూలనకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధిబాలలు, భిక్షాటనలో ఉన్న బాలలను గుర్తించి వాటి నిర్మూలన కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతీ మండల స్థాయి, గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటిలు ఏర్పాటు చేసి, బాలల స్నేహపూర్వక సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతీ అధికారి కృషి చేయాలని ఆమె తెలిపారు. బాల్య వివాహం జరుగుతున్నట్లయితే చైల్డ్ హెల్ప్లైన్ టోల్ ఫ్రీ నెంబరు 1098కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, బాల్య వివాహాలు జరిపితే అట్టి వారిపై బాల్య వివాహాల చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని, అధికారులను ఆమె ఆదేశించారు. ఐసిడిఎస్ పిడి ప్రవీణ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన ముఖ్యంగా ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా వేధింపులు ఇతర ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లయితే అన్ని శాఖల సమన్వయంతో బాల్య వివాహాలు నిలుపుదల చేయాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణాధికారి సిహెచ్.వెంకట్రావు, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం పిఓ జె.విజయ, చైల్డ్ హెల్ప్లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, ఎస్సై వి.మౌనిక, డివిజన్లోని సిడిపిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఇఓలు, సూపర్వైజర్లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే పల్లెల్లో పండుగ - ఎమ్మెల్యే బండారు

**- రూ.కోటి 50 లక్షలు అభివృద్ధి పనులకు భూమిపూజ**



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెల్లో పండుగ కళ వచ్చి పల్లె ప్రగతి విప్లవం రానున్నదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని మెర్లపాలెం, లొల్ల పేరవరం, బొబ్బర్లంక, నార్కెడిమిల్లి, అంకపాలెం గ్రామాల్లో కోటి 50 లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ సారధ్యంలో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి పల్లె ప్రగతి సాధించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం మెర్లపాలెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే లొల్ల గ్రామం లో 14.20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ పనులకు, పేరవరం గ్రామంలో 26 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ పనులకు, బొబ్బర్లంక గ్రామం ఎస్సీ ఏరియా నందు 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ పనులకు, నార్కెడిమిల్లి గ్రామంలో 22 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రైనులకు, అంకంపాలెం గ్రామం రజకపేట మరియు పాటిచెరువు వద్ద 26 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, సర్పంచ్లు మెర్ల రాము, కాయల జగన్నాథం, నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, మత్తబత్తుల రాజు, తోటకూర సుబ్బరాజు జుజ్జవరపు శ్రీహరి, మద్దూరి సుబ్బారావు, పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.


## మోటివేషన్ క్లాసులను ఏర్పాటు అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యువతకు వ్యక్తిత్వ వికాశంపై శిక్షణ అందించేందుకు లయన్స్ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ స్ఫూర్తి పేరిట మోటివేషన్ క్లాసులను ఏర్పాటు చేయడం అభినందనీయం అని సి.బి.ఐ. మాజీ జాయిం ట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కాకినాడ సినిమారోడ్ లోగల సూర్యకళామందిరంలో లయన్స్ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఆధ ర్యంలో స్ఫూర్తి పేరిట మోటివేషన్ క్లాస్ను ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ ప్రకాష్ అధ్యక్షత వహించగా సి.బి.ఐ. మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగాను, గవర్నర్ ఈశ్వర్ కుమార్ విశిష్ట అతిథిగాను, పాస్ట్ గవర్నర్ డా.బాదం బాలకృష్ణ సూర్యనారాయణ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత సెల్ ఫోన్ల రీల్సుకు అలవాటు పడిపోయారని, వారి ఏకాగ్రత 29 సెకన్లకు పడిపోయిందని అన్నారు. యువత జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే సమయాన్ని వృధా చేయకుండా పోటీపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉన్నతంగా స్థిరపడేందుకు ఇటువంటి మోటివేషన్ క్లాసులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నిడి శ్రీనివాస్, మెట్టా రాధసరస్వతి, ఆర్.సి.రాజేశ్వరి, ప్రాజెక్టు చైర్మన్ డా. నాగేంద్రకుమార్, చెక్క ప్రకాష్, క్లబ్ సెక్రటరీ వి.వి.రమణ, ట్రెజరర్ అనీల్కుమార్, రమణమూర్తి, మురళీ, దుర్గేష్, సుధాకర్ గుప్తా, రామసుబ్బారావు, మూర్తి, సునీత, రామలక్ష్మి, జ్యోతి వరలక్ష్మి, కిరణమ్మయి, గణేష్, వాణిప్రభ, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాలి

**- యుసిఇకె ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు - ముగిసిన రెండురోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఏఐ&ఎంఎల్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ 4.0" అను అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్డిపి) శనివారం సాయంత్రంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి యుసిఇకె ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎఫ్డిపి ప్రోగ్రామ్కు ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ఛార్జి డైరెక్టర్ ప్రొ.ఎ.ఎస్.ఎన్.చక్రవర్తి, సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా. ఎల్.సుమలత కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించగా డా.టి.శివరామకృష్ణ, డా. ఇ.సునీత కో-కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇటువంటి ఎఫ్డిపిల ద్వారా అధ్యాపకులకు నూతన సాంకేతికతలను నేర్చుకునేందుకు ఆసక్తి పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఎఫ్డిపి ప్రోగ్రామ్లను మరిన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్షాప్ను సద్వినియోగపర్చుకున్న అధ్యాపకులను, పరిశోధక విద్యార్థులను ఆయన అభినందించారు. రీసోర్స్పర్సన్స్ విశాఖపట్నం ఎంఎస్ఎంఈలోని మెకట్రానిక్స్ విభాగాధిపతి డా.కె.మురళీకృష్ణ, ఫైటెక్ ఎంబెడెడ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.బి.వల్లభ్రావులు ఇండస్ట్రీ 4.0లోని కీలక అంశాలైన ఐఓటి, ఎఐ&ఎంఎల్, డీప్ లెర్నింగ్, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ, డ్రోన్ టెక్నాలజీ, త్రీడి ప్రింటింగ్, రోబోటిక్స్ మరియు బయోటెక్నాలజీ వంటి అంశాలను వివరించారు. వీటి వలన విద్య, వ్యవసాయం, ఆరోగ్యం మరియు ఇతర రంగాలలో వినూత్న అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఇటువంటి ఎఫ్డిపి ద్వారా పరిశ్రమ మరియు విద్యారంగాల మధ్య సంబంధాలను మెరుగుపర్చడంతో పాటు అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను నేర్పించడం, విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడంలో మెరుగైన పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. అనంతరం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్కు హాజరైన అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్పర్సన్స్, యుసిఇకె అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఎంటెక్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్లను పరిశీలించిన జేసీ బృందం



**ఆత్రేయపురం,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ఆత్రేయపురం, పులిదింది, వద్దిపర్రు గ్రామములలో ఉన్న ఇసుక ర్యాంప్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.నిశాంతి, అధికారుల బృందం పరిశీలించారు. రీచ్ ల్లో ఇసుక లభ్యత, బాటలు నిర్వహణకు గల అవకాశాలు పరిశీలించారు. కలెక్టర్కు రెండు రోజుల్లో నివేదిక అందించనున్నట్లు తెలిపారు. జేసీ వెంట తహసీల్దార్ టి.రాజేశ్వరరావు, గోదావరి ప్రధాన పనుల విభాగం అసిస్టెంట్ ఇంజనీర్, మైన్స్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురంరూరల్, మేజర్న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాస రావు మాట్లా డుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.94 ,380/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.42,571/-లు, కేశఖండన ద్వారా రూ.5,920/-, తులాభారం ద్వారా రూ.300/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.19, 275/- మొత్తం రూ.1,62,446/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్న దాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎటపాక తహసిల్దార్‌ను మర్యాదపూర్వం కలిసిన టిడిపి నాయకులు



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నూతన తహసీల్దార్‌గా కారం సుబ్బారావు పదవి బాధితులను స్వీకరించడం జరిగింది. నూతన తహసీల్దార్‌ను టిడిపి నాయకులు బొల్లా పుల్లయ్య, దానే రాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి, పూలబొకేతో సన్మానించడం జరిగింది. అనంతరం మండలంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## సిపిఎం జిల్లా మహాసభలు లోగో ఆవిష్కరణ




పెద్దాపురం, మేజర్‌న్యూస్ : సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభల లోగోను సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కరణం ప్రసాదరావు ఆవిష్కరించారు. నవంబర్ 15, 16, 17 తేదీలలో పెద్దాపురంలో జరుగుతున్న మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ శనివారం యాసలపు సూర్యారావు భవనంలో మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అధ్యక్షతన లోగో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కరణం ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా మహాసభలు పెద్దాపురంలో నిర్వహించడం ఇది మూడవసారి అని, మహాసభలకు సంబంధించి పెద్దాపురం చారిత్రక అంశాలను, పోరాట అంశాలను వివరిస్తూ లోగోను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, గడిగట్ల సత్తిబాబు, పెంటయ్య, డి.కృష్ణ, రొంగల సుబ్బలక్ష్మీ, గాడి సత్యవతి, విశ్వనాధం, డి.క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ గోల్డ్ సేవలు స్ఫూర్తిదాయకం

– గవర్నర్ వెంకటేశ్వరరావు

కాకినాడ అక్టోబర్ 19 రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉందని రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరారావు (విజయనగరం) అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ప్రత్యేక సమావేశం రోటరీ క్లబ్‌లో క్లబ్ అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ గవర్నర్ వెంకటేశ్వరరావు సభ్యుల నిర్దేశించి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైగా రోటరీ గోల్డెన్ జూబ్లీ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రోటరీ డిస్ట్రిక్ట్ కే మార్గ దర్శకంగా ఉందని కొనియాడారు. సమాజంలో ఉన్నత స్థానాలతోపాటు ప్రముఖులు ఈ క్లబ్‌లో సభ్యులుగా కొనసాగడం శుభపరిణామమని అన్నారు. విద్య, వైద్య, ఆరోగ్య, కార్యక్రమాలతోపాటు అంతర్జాతీయ రోటరీ ప్రతిపాదించిన ప్రధాన ఏడు సేవా కార్యక్రమాల నిరంతరం ఆచరణలోకి పెడుతూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారని అభినందించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ డిస్ట్రిక్ట్ లోనే ఒక ప్రతిష్టాత్మకమైన క్లబ్బుగా గుర్తింపు పొందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొంటూ ఈ క్లబ్ ద్వారా శాశ్వత ప్రాజెక్టు నుండి నిరంతరం ప్రజలకు సేవలు అందించడం జరుగుతోందని తాను అధికారిక పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టులన్నీ సందర్శించడం జరిగిందని, ప్రతి ప్రాజెక్టు చేస్తున్న సేవలు ఎంతో విలువైనదిగా ఆయన ప్రస్తావించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ వంటి ప్రాజెక్టు నిర్వహణ కష్టమైనప్పటికీ అంకిత భావంతో నిర్వహిస్తూ వేలాదిమందికి పునర్జన్మ కల్పించడంలో రోటరీ గోల్డ్ సభ్యులు పాత్ర ప్రశంసించదగ్గ విషయమన్నారు.క్లబ్ అధ్యక్షులు ఎస్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సభ్యులందరూ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎస్ శ్రీకాంత్ టీమ్ వర్కునురోటరీ గవర్నర్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరారావు ప్రత్యేకంగా కొనియాడారు.క్లబ్ అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ తన వ్యక్తిగతంగా రోటరీ ఫౌండేషన్‌కు వెయ్యి డాలర్ల విరాళ చెక్కును రోటరీ గవర్నర్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. క్లబ్ సభ్యులందరి సమక్షంలో రోటరీ గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావును క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్, డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, కార్యదర్శి దామెర శ్రీకాంత్ లు ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. 50 వేల రూపాయలు విలువ చేసే పౌష్టిక ఆహార కిట్లను బాలబాలికలకు రోటరీ గవర్నర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.





కార్యక్రమంలో సభ్యులు అందరి చేత కిట్లను అందించే సేవ కార్యక్రమం సభ్యులకు స్ఫూర్తిగా నిలిచింది.
కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ధనసాగర ప్రసాద్, కార్యదర్శి దామెర శ్రీకాంత్, కోశాధికారి స్వరూప్ రాజ్, డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, డాక్టర్ టీవీ బాలకృష్ణ, డాక్టర్ త్రిమూర్తులు రాయుడు, డాక్టర్ గోపీనాద్, డాక్టర్ ట్రస్ట్ రామకృష్ణ, డాక్టర్ ముత్తా నవీన్, డాక్టర్ జి.ఎస్.మూర్తి, అప్పసాని కృష్ణకుమారి, జీ.కే. శ్రీనివాస్, తాళ్లూరు శ్రీనివాసరాజు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, చందు, బుచ్చిరెడ్డి, పద్మరాజు, నెక్కంటి శ్రీనివాస్, ఉషారాణి, వై.డి.రామారావు, కోటగిరి నాని, డి.సాయి కృష్ణ, సత్తి రవి రెడ్డి, సోనీ బుజ్జి, గోదవర్తి సత్యమూర్తి తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## గంజాయి సారాయి జోలికి పోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

– సిఐ సన్యాసి నాయుడు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : గంజాయి, సారాయి జోలికి పోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసి నాయుడు కోరారు. మండలంలోనికింద్రలో శనివారం గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమార్జన కొరకు గంజాయి పండించిన, కొనుగోలు చేసిన, అక్రమ రవాణా కు పాల్పడిన 9381123100 నెంబర్ కు తెలియపరచాలన్నారు. తెలియపరచిన వారి వివరాలుగొప్యంగా ఉంచి తగిన పారితోష్కం ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అలానే అటవి భూముల్లో గాని, వ్యవసాయ క్షేత్రాల్లో గాని, జన సంసార ప్రదేశాల్లో గాని అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. సైబర్ నేరాలు, రోడ్ యాక్సిడెంట్‌లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సిఏ సన్యాసి నాయుడు, ఎస్సై నరసింహ మూర్తి వివరించారు.

## ఈ నెల 22 నుండి రెవెన్యూ గ్రామ సభలు



పెదపూడి, మేజర్ న్యూస్ : మండలంలోని రీ సర్వే పూర్తయిన 18 రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 22 నుండి నవంబర్ 16 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బి. సీతాపతిరావు తెలిపారు. ఆయా గ్రామసభలలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సమస్యలు, విస్తరణ హెచ్చుతగ్గులు, జాయింట్ ఎల్పీఎంలు, ఖాతా నెంబర్ తప్పులు, న్యూట్రిషన్లు, కొరియేషన్ తదితర సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 22న రామేశ్వరం గ్రామపంచాయతీ వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామసభ నిర్వహిస్తామన్నారు. 23న వేండ్ర, 24 న ఏపీ త్రయం, 25 న చింతపల్లి, 26 న దోమాడ, 29 న పుట్టకొండ, 30 న కరకుదురు, నవంబర్ 1 వ తేదీన సంపర, 02న పెదపూడి, 5 న కాండ్రేగుల, 06 న కుమారప్రియం, 07 న సహాపురం, 8న కైకవోలు, 12 న పైన, 13 న పెద్దాడ, 14 న రాజుపాలెం, 15న గండ్రేడు, 16న జి.మామిడాడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటల నుండి గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా గ్రామసభలకు రైతులు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సీతాపతి విజ్ఞప్తి చేశారు.

## చెరువులను తలపిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు

– కానరాని ఆర్ఎంబి అధికారులు




రౌతులపూడి, మేజర్ న్యూస్ : ప్రతిపాడు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.దీంతో ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారాయి.అయినా బాధ్యత గల ఆర్ అండ్ బి అధికారులు కనీస%శీ% మరమ్మత్తులు చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రయాణికులు అసహనానికి వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో భారీ వాహనాల రాకపోకలకు రోడ్లు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి.బారీ గోతులతో కాలినడకన పాదచారులు,టూ వీలర్స్, ప్రయాణికులు తరచూ గాయాల పాలవుతున్నారు. ప్రజా ప్రతినిధులు అండ అధికారులు నిర్లక్ష్యం వెరసి ప్రయాణికులకు ప్రాణ సంఘటనగా మారింది.ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించుకుండా క్వారీల నుండి మితిమీరిన మెట్టల్ రాయి క్రషర్ నుండి భారీ లోడులతో వందలాది లారీలు తరచూ రాకపోకలు సాగిస్తున్నాయి.సంపద తరలిపోతున్న మౌలిక వసతులు లేవు.ఆర్ అండ్ బి రోడ్లో ప్రయాణికులకు రక్షణ లేదు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, మైన్స్,ఆర్ అండ్ బి,రెవెన్యూ సంబంధిత అధికారుల బాధ్యత రహిత విధులపై ప్రజలు మండిపడుతున్నారు.ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడవలసిన అధికారులు కంచె చేను మేస్తే సామెతన వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులకు, ఆయా గ్రామాల మీదిగా ప్రయాణిస్తున్న ప్రజలకు లారీలు దుమ్ము ధూళి కాల్షియంతో ప్రజలు పలు రోగాలు బారిన పడుతున్నారు.కత్తిపూడి నుండి రౌతులపూడి వరకు ఆర్ఎంబి రోడ్ ను ప్రయాణించాలంటే భయాందోళన చెందుతున్నారు.ప్రభుత్వం మారినా రోడ్ల స్థితిగతులు మారలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

## విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఫుట్ పెట్రోలింగ్




ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మెయిన్ రోడ్డు నందు నందు మరియు కంచర్ల లైన్,ఎర్ర కొండ ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించటం జరిగింది. దీనిలో భాగంగా మెయిన్ రోడ్డు కి ఆనుకుని ఉన్న దుకాణ దారులకు ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కల్పించడం జరిగింది. అలాగే క్రైమ్ జరిగే ఏరియాలలోనూ మరియు నిర్మానుష్య ప్రదేశాలలో మద్యం తాగుతూ తున్న కొంతమంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు బుక్ చేయడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ధవలేశ్వరం సిఐ గారితో పాటు ఎస్సై క్రాంతికుమార్ హరిబాబు మరియు ఎఎస్సైలు, స్టేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శనీశ్వర స్వామి ఆలయంలో భక్తులు తైలాభిషేకాలు



కొత్తపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంఛార్జి ఆలయ సహాయ కమిషనర్,కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.తైలాభిషేకముల రూ.1,26,635,అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.28,500ఆదాయంవచ్చినట్లు తెలియజేశారు.

## ఫంక్షన్ల పేరిట అనవసర ఆర్భాటాలకు పోకుండా ఆ సొమ్మును సామాజికసేవకు వినియోగించాలి




– డా. బాదం బాలకృష్ణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఇంట జరిగే ఫంక్షన్లకు అనవసర ఆర్భాటాలకు పోకుండా ఆ సొమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించి జన్మసార్థకం చేసుకోవాలని డా. బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ చైర్మన్ డా. బాదం బాలకృష్ణ లయన్స్ క్లబ్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ పేర్కొన్నారు.కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్లో గల డా. బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్‌లో లయన్స్ క్లబ్ సంకల్ప్ ఆధ్వర్యంలో క్లబ్ జోన్ చైర్మన్ లయన్స్ క్లబ్ సంకల్ప్ చార్టర్ ప్రెసిడెంట్ సామా రాజేశ్వరి భర్త సామా రమేష్ జన్మదినం పురస్కరించుకుని లక్ష 40 వేల రూపాయల విలువైన బయోకెమిస్ట్రీ ఎనలైజరును క్లినికల్ ల్యాబ్‌కు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సంకల్ప్ ప్రెసిడెంట్ సమయమంత్రి లక్ష్మీలావణ్య అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ ముఖ్యఅతిధిగాను, పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ విశిష్ట అతిథిగాను, రీజనల్ చైర్మన్ రాజేశ్వరి, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులకు సామా రాజేశ్వరి రమేష్ దంపతులు ఆటో ఎనలైజరును అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఈశ్వర కుమార్, పాస్ట్ గవర్నర్ డా. బాలకృష్ణ, జోన్ చైర్మన్ సామా రాజేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంట జరిగే ఫంక్షన్లకు ఖర్చు చేసే సొమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించి జన్మ సార్థకం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎల్.సి.ఐ.ఎఫ్. కో–ఆర్డినేటర్ మెట్టా రాధా, ఆర్.సి. పునమరాజు రాజీ, జి.ఎం.టి. సీతారామరాజు, జి.ఎల్.టి. ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ శ్రేయస్ ప్రెసిడెంట్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, లయన్స్ క్లబ్ సంకల్ప్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన వాసంశెట్టి సత్యం



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం,పంచాయితీరాజ్ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామంలో ఉపాధి హామీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేశారు. ముందుగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు సత్యంని కర్పూరమాలతో సత్కరించి, మేల తాళాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉపాధి హామీ నిధులతో సుమారు రూ.3 లక్షల విలువైన సిమెంటు రోడ్ పనులకు వాసంశెట్టి సత్యం, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరబధ్రరావు భూమిపూజ చేశారు. అనంతరం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సత్యంని ఘనంగా సత్కరించి సీతారాముల ప్రతిమను బహుకరించి వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, హసన్‌బాద ఎంపిటిసి యర్రం దేవి, రామచంద్రపురం ఎంపిడిఓ కె.పద్మజ్యోతి, రామచంద్రపురం పంచాయితీ రాజ్ ఏఈ ఏసురత్నం లను సర్పంచ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉప సర్పంచ్ నీలం భవాని, వార్డ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బడిఈడు గల పిల్లలు బడిబయట ఉండరాదు



– జిల్లా విద్యాశాఖ అధికారి

సామర్లకోట, మేజర్ న్యూస్ : బడిబయట పిల్లలు ఉండరాదు అనే ఉద్దేశంతో సామర్లకోటలో పెద్దపులి చెరువు ప్రాంతంలో నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ తెలిపారు శనివారం సామర్లకోట పట్టణ పరిధిలోని పెద్దపులి చెరువు ప్రాంతంలో భిక్షాటన చేసుకొని జీవిస్తున్న కుటుంబాల సంబంధించిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన బడి బయట పిల్లల ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం బడిఈడి గల పిల్లలు బడిలోనే ఉండాలని అన్నారు 6 నుండి 18 సంవత్సరాలలోపు గల పిల్లలు ఎక్కడా కూడా చదువుకోకుండా బయట తిరగరాదని అన్నారు సామర్లకోట లోని పెద్దపులి చెరువు ప్రాంతంలో వేరే ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న తల్లిదండ్రులకు సంబంధించిన 21 మంది పిల్లలను గుర్తించి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ పాఠశాల నిర్వహణ కొరకు ప్రత్యేకంగా ఒక వాలంటరీ ఏర్పాటు చేశామని ప్రతిరోజు పిల్లలందరినీ బడికి పంపే విధంగా తల్లిదండ్రులు చూడాలని అన్నారు సామర్లకోట బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ఈ పిల్లలతో భిక్షాటన చేస్తున్న కారణంగా ఇటీవల సర్వేలో పిల్లలను గుర్తించినట్లు తెలిపారు దాని ప్రకారం పిల్లలకు నాన్ రెజిస్ట్రేషన్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు ఈ విద్యా కేంద్రంలో ఉచిత విద్యతోపాటుగా ప్రభుత్వం అందించే పుస్తకాలు యూనిఫారాలు మధ్యాహ్న భోజన పథకం అందజేస్తామని తెలిపారు కాబట్టి ఈ పిల్లలను ఎక్కడికి బయటికి పంపకుండా స్కూల్ కు చక్కగా తయారుచేసి స్నానం చేయించి క్రాప్ చేయించి మంచి బట్టలు వేయించి బడికి పంపాలని కోరారు పిల్లలు చేత భిక్షాటన చేయించడం వలన వారు కిడ్నాప్ కు గురయ్యే గురయ్యే అవకాశం ఉందని తెలిపారు సందర్భంగా సామర్లకోట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పిల్లలకు టెస్ట్ బుక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారి సిహెచ్ వెంకటరావు జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసు, మండల విద్యాశాఖ అధికారులు వైస్ శివరామకృష్ణయ్య పీ పుల్లయ్య ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ కె హరికృష్ణ సీఆర్పీలు ఏ వీర్రాజు కే ఉమామహేశ్వరరావు ఎం శ్రీనివాసరావు కే తనుజ కే నాగమణి శిక్షణా కేంద్రం వాలంటీర్ బొడ్డు ప్రవీణ్ ఎలిమెంటరీ పాఠశాలల హెడ్మాస్టర్లు నాగేశ్వరరావు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వందన్ వికాస కేంద్రాలు ద్వారా అభివృద్ధి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో వందన్ వికాస కేంద్రాలు ద్వారా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శనివారం జిసిసి డివిజనల్ మేనేజర్, వెలుగు డిపిఎం, ఎ పి యం లతో వందన్ వికాస్ కేంద్రాలు ద్వారా మహిళా సంఘాల సభ్యులు అభివృద్ధి చెందే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని మహిళా సంఘాల సభ్యులు వందన వికాస కేంద్రాల ద్వారా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. వందన్ వికాస కేంద్రాల సభ్యులను వెయ్యి మందిని గుర్తించి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వందన్ వికాస కేంద్రాలు అభివృద్ధి చెందే విధంగా వెలుగు అధికారులు, సిబ్బంది, జిసిసి అధికారులు సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. వచ్చే సీజన్లో పసుపు, చింతపండు, చీపుర్లు, జీడిమామిడి పిక్కలు, జాఫ్రాలు తదితర అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఏజెన్సీలో మహిళా సంఘాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నది పిఓ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, వెలుగు డిపిఎం అపర్ణ, యాంకర్ పర్సన్ రామరాజు, ఏపీయం లు పాల్గొన్నారు.

## అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి పీహెచ్ కి చెందిన అప్పలరాజుపేట గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక వైద్యులు సుష్మ వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులుఅందచేశారు. ఈ కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఎం ఎల్ హెచ్ పి రామారావు ఏ ఎన్ ఎం భవాని,హెచ్ వి లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య, 104 డి ఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు సేవలు అందించారు.

## పల్లె పండగ వారోత్సవాలు..




ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : సుఖ సంతోషాలతో రాష్ట్ర ప్రజలంతా పల్లె పండగ నిర్వహించుకోవాలని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుకుల సత్య ప్రభ రాజా అన్నారు. శనివారం ఏలేశ్వరం మండలం మర్రివీడు, జే. అన్నవరం, తూర్పు లక్ష్మీపురం తదితర గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగను ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు.

రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో పండగ వాతావరణంలో జీవించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సాధించి రహదారుల నిర్మాణం, తాగునీరు, సానిటేషన్, ప్రజారోగ్యం వంటి అంశాలపై ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా గ్రామాలలో అవసరమైన సిమెంట్ కాంక్రీట్ రోడ్లకు ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి, కూటమి నాయకులు వరుపుల తమ్మయ్య బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి



**- ఎస్సై నరసింహమూర్తి**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని రాజవొమ్మంగి ఎస్ఐఈ నరసింహమూర్తి అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించిన లోడు వేయడం కాని ఘాట్ ప్రదేశాల్లో హారన్ వాడకపోవడం,మితిమీరిన వేగంతో ప్రయాణించడం సరి కాదన్నారు. పాసింజర్ ఆటో నిబంధనలకు అనుగుణంగా నడుపుకోవాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలానే సారాయి గంజాయి వంటి మాదక ద్రవ్యాలు రవాణా చేసినట్లయితే తీవ్రమైన చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు.

# పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం అసోసియేషన్ భవనంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.రాజమండ్రికి చెందిన రమాడెంటల్ వైద్యులు డా.అమర్ దంతపరీక్షలు చేసారు.డా.మోహన్స్ డయాబెటిస్ ఆసుపత్రి వైద్యులు డా.దుర్గాప్రసాద్ షుగర్ వ్యాధి కోసం రక్త పరీక్షలు చేసారు.డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులు డా.ఎస్.విజయ, హరిబాబు లు కంటి పరీక్షలు నిర్వహించారు.పి.వి.ఎన్.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డా.అమర్, దుర్గా ప్రసాద్,డా.విజయ హరిబాబులు దంత, కంటి, షుగర్ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.డా.ఎమ్.కృష్ణారెడ్డి,ఎమ్ వి సుబ్రహ్మణ్యం,,తో పాటు సుమారు ఏభై మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం . బ్లూ చిప్స్ ఇన్వెస్ట్మెంట్ మార్కెటింగ్ మేనేజర్ సుబ్బారావు పెట్టుబడులు, ఇన్కమ్ టాక్స్ మినహాయింపులు పై అవగాహన కల్పించారు.

# విరాళాలు అందించడం ద్వారా పర్మినెంట్ ప్రాజెక్ట్స్‌కు పెద్ద మొత్తంలో నిధులు

**- రోటరీ క్లబ్ 3020 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎం.వెంకటేశ్వరరావు**

రోటరీ ఫౌండేషనుకు విరాళాలు అందించడం ద్వారా క్లబ్ చేపట్టే పర్మినెంట్ ప్రాజెక్ట్స్‌కు రోటరీ ఫౌండేషన్ ద్వారా పెద్ద మొత్తంలో నిధులు సేకరించవచ్చని రోటరీక్లబ్ 3020డిస్ట్రిక్ట్‌గవర్నర్ డా.ఎం. వెంకటేశ్వం రావు పేర్కొన్నారు.రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ అధికార పర్యటనకు విచ్చేసి కాకినాడ భానుగుడి సెంటర్లో ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణలోభాగంగాచేపట్టినమొక్కలపంపిణీ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎం.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని బాటసారులకు మొక్కలను పంపిణీ చేసారు. అక్కడ నుండి కల్పన సెంటర్లోగల ఎస్.ఎం.ఎస్. రోటరీ హాల్‌లో రోటరీ బ్లడ్ బ్యాంక్‌ను సందర్శించారు. బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ డాల్ఫిన్ రెస్టారెంట్ అధినేత బదిరెడ్డి వెంకన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎం. వెంకటేశ్వరరావు సాలువా కప్పి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.కామరాజు డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎం.వెంకటేశ్వరరావుకు బ్లడ్ బ్యాంక్‌ను చూపించి అక్కడ ఏర్పాటు చేసిన మిషనరీ ఫీచర్స్ గురించి వివరించారు. అనంతరం రోటరీ క్లబ్ హాలుకు చేరుకున్న డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎం.వెంకటేశ్వరరావు పాల్‌హారీస్ విగ్రహానికి పుష్పాంజలిని



ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ సెక్రటరీ దామెర శ్రీకాంత్ స్వాగతం పలికారు. క్లబ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శిష్టాల అధ్యక్షత వహించగా డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎం. వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన న్యూట్రీషియన్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎం.వెంకటేశ్వరరావు అసిస్టెంట్ గరవ్నర్ ధనసాగర్ ప్రసాద్ చిన్నారులకు న్యూట్రీషియన్ కిటను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ డిస్ట్రిక్ట్‌లో టాప్ 5 క్లబ్స్ లో ఒకటి అయిన రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ మరిన్న ప్రాజెక్టును చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అసిసెంట్ గవర్నర్ ధనసాగర్ ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో ఓల్డేజ్ హోమ్ సోలార్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా రోటరీ ఫౌండేషన్కు క్లబ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శిష్టాలచెక్కులనుగవర్నర్ డా.వెంకటేశ్వర రావుకు అందించారు.అదేవిదంగాక్లబ్ సభ్యులు కృష్ణకుమారి, ఉషారాణి చెక్కులను అందజేసారు.కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ డా. వెంకటేశ్వరరావు క్లబ్ సాలువా కప్పి జ్ఞాపికను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సర్వీసెస్ డైరెక్టర్ నెక్కంటి శ్రీనివాస్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎస్.వి.ఎస్.రావు, క్లబ్ ట్రెజరర్ సరూపరాజు, పాస్ట్ ప్రెసిడెంట్ వై.డి. రామారావు, జి.కె.శ్రీనివాస్, పద్దరాజు,సంజయ్‌గుప్తా. డా.బాలకృష్ణ,డా.రామకృష్ణ,విస్సు, సుబ్రహ్మణ్యం, చార్మినార్ వర్మ, కర్రి బుచ్చిరెడ్డి, మేడపాటి విజయ కృష్ణరెడ్డి, సత్యమూర్తి, పెద్ద సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో శనివారం ఆర్డీఓ కె.శ్రీరమణి, ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఆయాలు, వర్కర్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలు మూడు అంగన్‌వాడీ వర్కర్లకు, 12 అంగన్‌వాడీ హెల్పర్ల ఎంపికకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు డా.ఎల్.అనూషరాయ్, సిడిపిఓలు జి.ఉష, పూర్ణిమ, పద్మావతి, సాయిలత, అంగన్‌వాడీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రోడ్డుపై ఉన్న గోతులు పూడ్చివేత



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట కేనాల్ రోడ్లో జీ. మేడపాడు పరిసరాల్లో వాహనదారులకు ప్రమాదాలు కలిగిస్తున్న పెద్ద,పెద్ద గోతులను పూడ్చివేయడానికి శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుకు వచ్చారు. తెలుగు రైతు కాకినాడ పార్లమెంట్ కమిటీ చైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు నేతృత్వంలో రోడ్ల మరమ్మత్తులు కార్యక్రమం చేపట్టారు. గ్రామ స్థాయిలో నుండి నాయకులు కూడా పాల్గొని, శ్రీనుబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తోటకూర శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆకస్మిక తనిఖీలలో భాగంగా జిల్లా విద్యాధికారి పి.రమేష్ శనివారం ఉదయం సామర్లకోట పట్నంలోని ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల తరగతులను పరిశీలించి, 10వ తరగతి విద్యార్థులతో మమేకమై, ఒత్తిడిని జయిస్తూ విజయలవైపు ఎలా అడుగులు వేయాలో దిశానిర్దేశం చేసి రాబోయే పరీక్షల్లో అత్యున్నత విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియచేశారు.పదవతరగతి ఉపాధ్యాయులకు కొన్ని సూచనలిచ్చారు. వీరి వెంట మండల విద్యాశాఖాధికారులు – వై. శివరామ కృష్ణయ్య పి.పుల్లయ్య , సి.ఆర్.పి లు వున్నారు. వీరిని పాఠశాల కరస్పాండంట్ ఎస్.వి.వి.ప్రకాష్ , ప్రిన్సిపాల్ టి. సునీత , వైస్ ప్రిన్సిపాల్ పి. గౌరి అనుసరించారు.

## తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు పోలీసులు సస్పెండ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన ఒక పేకాట కేసులోనూ, ముక్కామల గ్రామ పరిధిలో జరిగిన పేకాట శిబిరం కేసులోనూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసుకు సంబంధించి నిడదవోలు సీఐ శ్రీనివాసరావు, పెరవలి ఎస్సై అప్పారావు, పెరవలి స్టేషన్ రైటర్ మరియు పెరవలి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఒక కానిస్టేబుల్ లను సస్పెండ్ చేస్తూ ఏలూరు రేంజ్ డీఐజీ అక్టోబర్ 19వ తేదీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులకు సంబంధించి అవినీతికి పాల్పడ్డారని ఆ కేసం తప్పుదోవ పట్టించారని పలు ఆరోపణ రావడంతో విచారించి శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు ఏలూరు రేంజ్ డీఐజీ తెలియజేశారు.

## నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నిర్ణయించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. శనివారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో గోదావరి, ఏలేరు, పంప, సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు కింద ఇప్పటికే నీటి సంఘాలు ఉన్నాయని, దీనికి సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గం వారీగా అడంగల్ అనుసరించి రైతులు వివరాల జాబితా సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా తూర్పు ఆయకట్టు కింద నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాదేశిక నియోజకవర్గం పరిధి నిర్ణయించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు మండల స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, ఈఈ శేషగిరిరావు, కాకినాడ, పెద్దాపురం డీఈ ఎం.రవి, కాకినాడ, ఆర్.పోచారావు, పుష్కర కెనాల్ ఈఈ రాజేశ్వరరావు, శ్రీనివాసు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**- ముమ్మా శ్రీనివాస్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల్లోనే పల్లెలు అభివృద్ధి బాట పట్టాయని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముమ్మా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో అభివృద్ధి పనులకు శనివారం అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముమ్మా శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిననాటినుంచి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి బుల్లెట్ రవికుమార్, టిడిపి నాయకులు మాదినేని వెంకటేశ్వర్లు, ముత్యాలు, రమేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి కోసమే పల్లె పండుగ

**- ఎమ్మెల్యే చినరాజప్ప**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రగతి కోసమే పల్లె పండుగ



కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌లు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారని, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం పెద్దాపురం మండలంలో పల్లె పండుగ ప్రారంభోత్సవాల కార్యక్రమం ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో చదలాడ, తిరుపతి, దివిలి గ్రామాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే చినరాజప్ప , జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబులు పాల్గొని శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం వస్తుందని, ఈ పనులన్ని సంక్రాంతికి పూర్తిచేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, త్వరితగతిన పనులు పూర్తి చేయలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకె సత్యవతి, సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ, సర్పంచ్ మేయుళ్ల కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, పిఆర్ జెఇ . శ్రీనివాసరావు, ఎన్ ఆర్ ఈ జి ఈ ఎస్ జేఈ సతీష్ కుమార్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వివరాలు ఆన్‌లైన్ పనులు వేగవంతం చేయాలి

**- జేసీ రాహుల్ మీనా**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వివరాలు కంప్యూటరీకరణ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వివరాలు కంప్యూటరీకరణ పనుల పురోగతిపై శనివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సహకార, జిల్లా సహకార బ్యాంకు మేనేజర్లు సూపర్వైజర్లతో జేసీ రాహుల్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోని బ్యాంక్ ఖాతాలు, రైతుల వివరాలు అన్ని ఆన్ లైన్ పొందుపరచాలన్నారు. ఈ పనులకు సంబంధించి తొలిదశలో భాగంగా డీసీపీ(డేటా క్యాప్చరింగ్ పార్ట్) వివరాలను నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. కేవైసీ వివరాలు దొరకని రైతులు వివరాలను బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లు ప్రత్యేక దృష్టి పెట్టి అక్టోబర్ చివరినాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీసీసీబీ సీఈవో ఆర్.నరసింహారావు, డీజీఎం ప్రవీణ్ కుమార్, డీసీవో జీ.వెంకట కృష్ణ, డిప్యూటీ కోపరేటివ్ అధికారి బి.దుర్గాప్రసాద్, వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పెరవలి మండల వ్యాప్తంగా ఘనంగా అట్లతద్ది సంబరాలు



**- తెలుగింటి ఆడపడుచుల పండుగ అట్లతద్ది**

**పెరవలి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో పెద్దవారి నుండి యుక్త వయసు యువతి ల వరకు సాంప్రదాయబద్ధంగా అత్యంత ఆర్భాటంగా జరుపుకునే పండుగల్లో అట్లతద్ది పండుగ ఒకటి. అట్లతద్ది సందర్భంగా అక్టోబర్ 19వ తేదీ శనివారం పెరవలి మండలంలోని వివిధ గ్రామాలలో అట్లతద్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ పట్టుచీరలు కట్టిన మహిళలు యువతులు ఉయ్యాల లు ఊగటం కాలువలలో చెరువుల వద్ద దీపాలు వదలడం కనిపించింది. అట్లతద్ది పండుగ రోజు యుక్త వయస్సు యువత మరియు పెళ్లయిన వారు తెల్లవారుజామునే లేచి తల స్నానం ఆచరించి గోరింటాకు చేతులకు పెట్టుకుని గౌరీ దేవికి పూజ చేసి తిరిగి సాయంత్రం చంద్రోదయాన్ని చూసి గౌరీదేవికి అట్లు, కుడుములు, బెల్లం తారికులు, వాయినాలు సమర్పించి అనంతరం ప్రసాదాలు స్వీకరించటం పరిపాటిగా వస్తుంది. ఇలా నిష్ట గా చేయడంలో ఎంతో విశిష్టత ఉంది. గ్రామాల్లో అట్లతద్ది సందర్భంగా యువత యువతులు అందరూ కాళ్లు చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వాయినాలు ఇవ్వడం గ్రామ కూడళ్ళు లో పంట చేలు వద్ద చెట్లకు వేసిన ఉయ్యాలలో ఊగుతూ అట్లతద్ది వేడుకను జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుంది అని చెప్పవచ్చు. తదుపరి సమీపంలో ఉన్న కాలువలు వద్దకు చెరువులు వద్దకు వెళ్లి దీపాలు వదలటం పూజా కార్యక్రమాల తర్వాత ప్రసాదాలు పంచి పెట్టుకోవడం అంతా ఒక సందడి వాతావరణం లో జరుగుతుంది. కొత్తగా పెళ్లయిన యువతులు తమ అత్తవారిని తీసుకువచ్చి పూజా కార్యక్రమాల్లో అత్తగారితో కలిసి పాల్గొంటూ ఉంటారు. ఎవరి శక్తి కొలది వారు ముగ్గురు కానీ ఐదుగురు కానీ ముత్తైదువులకు అట్ల వాయినాలు సమర్పిస్తారు. ఇలా చేయడం వల్ల గౌరీదేవి అనుగ్రహంతో పాటు సుఖ సౌభాగ్యాలు కలకాలం నిలవడంతో పాటు పుణ్యం వస్తుందని పురాణాలు చెబుతుంటాయి. గ్రామాల్లో పెళ్లికాని పిల్లలు ఈ వ్రతం చేస్తే తాము కోరిన వరుడు వస్తాడని ప్రతీతి. వివాహిత స్త్రీలు ఈ వ్రతం చేస్తే ఉమాదేవి అనుగ్రహానికి పాత్రులై సౌభాగ్యంతో తులతూవుతారు అని నమ్మిక. ఏది ఏమైనా అట్లతద్ది పండుగ సంబరం చూడాలంటే గ్రామీణ ప్రాంతాలకు వస్తేనే తెలుస్తుంది.

# పెరవలి మండల జనసేన నాయకుడు నాగరాజు మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి కానూరు గ్రామానికి చెందిన పెరవలి మండల జనసేన నాయకుడు నాగరాజు గుండెపోటుతో అక్టోబర్ 19వ తేదీ శనివారం ఉదయం మృతి చెందారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. పెరవలి మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేశారు. పెరవలి మండలంలో జనసేన పార్టీ ఆవిర్భావం నుండి చురుకుగారాజకీయాలలో పాల్గొని, పెరవలి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలుచేపడుతున్నారు.నాగరాజు మరణ వార్త తెలియగానే హుటాహుటిన పర్యాటక, సాంస్కృతిక మంత్రి వర్యులు కందుల దుర్గేష్ కానూరు చేరుకొని నాగరాజుకి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించి, ధైర్యంగా వుండాలని కోరారు. నాగరాజు మృతి కుటుంబానికి, జనసేన పార్టీకి తీరనిలోటు అన్నారు. నా అనుచరుడుగా ఎల్లప్పుడు పార్టీ, ప్రభుత్వకార్య క్రమలలో పాల్గొనే నాగరాజు ఇక లేడు అని ఊహించటానికే మింగుడుపడటం లేదు అన్నారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పెరవలి మండల జనసేన అధ్యక్షుడు పిప్పర రవి, జనసేన నాయకులు పాల వీరాస్వామి, సంగీత నాగు, పోలిరెడ్డి రాంబాబు, కాకర్ల నాని గ్రామ టీడీపీ – జనసేన నాయకులువాకలపూడి వీర్రాజు, ముళ్ళపూడి రాజు, కొమ్మిశెట్టి రామకృష్ణ, రంకిరెడ్డి ప్రసాద్, బండారు నవీన్, కొమిశెట్టి చింటూ, దొడ్డిపట్ల భాస్కర్, కారింకి శివ, తుపాకుల శివ తదితరులు నాగరాజు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నగర ప్రజలకు నాణ్యమైన, శుద్ధి చేసిన మంచినీటిని అందించేటమే లక్ష్యం



**- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు )**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గోదావరి నది పరివాహ ప్రాంతంలో ఉన్న నీటిని శుద్ధిచేసి నగర ప్రజలకు సకాలంలో అందించడమే తమ లక్ష్య మని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం పుష్కరాల రేపు వద్ద హెడ్ వాటర్ వర్క్స్‌లో మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన టర్బన్ మోటార్ ను శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా మంచినీటికి అవస్థలు పడకుండా వారి దాహార్తిని తీర్చే దిశగా తమ కూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. వరదలు వచ్చి గోదావరికి నీటిమట్టం పెరిగినప్పుడు, వేసవి లో నీటిమట్టం తగ్గుముఖం పట్టిన సమయంలో పంపులు ఏ విధంగా పనిచేస్తున్నది లేనిది పరిశించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని, గతంలో ఇటువంటి పరిశీలన లేకపోవడం కారణంగానే నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి అధికారులతో రెండు సార్లు చర్చించి నాలుగు మోటార్లు అయిన 100 హెచ్ పి, 60హెచ్ పి, 40 హెచ్ పి పంపు సెట్లు ద్వారా నీటిని వివిధ స్టేజీలలో శుద్ధిచేసి నీటిని ప్రజలకు అందజేయడం జరుగుతున్నదన్నారు. మున్సిపల్ అధికారులతో చర్చించి సబ్మెర్సిబుల్ మోటారు స్థానంలో 150 హెచ్ పి సామర్థ్యం కలిగిన వర్టికల్ టర్బన్ మోటార్లను అమరిస్తే ఎటువంటి వరదలు, వ్యర్థాలు అడ్డు పడినప్పటికీ నీటి శుద్ధి కి ఎటువంటి ముప్పు వాటిల్లదని ఆయన అన్నారు. 150 హెచ్ పి సామర్థ్యం కలిగిన వర్టికల్ టర్బన్ మోటారు అమర్చినందున 15 లక్షల రా నీటిని శుద్ధిచేసి ప్రజలకు నిరంతరం నీటి సరఫరాకు దోహదపడుతుందని ఆయన అన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఆరోగ్యకరమైన, సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. అమృత్ సర్ పథకం ద్వారా గతంలో వేసిన పైపులైన్లు ముఖ్యమైన మెయిన్ నీటి పైపులైన్లు మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.దీని ద్వారా రాజమహేంద్రవరం ప్రజలకునాణ్యమైన, సురక్షితమైన నీటిని అందించగలు గుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు పలువురు స్థానిక నాయకులు, ఎలక్ట్రికల్ ఏఈ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిడదవోలులో 184.74 కోట్ల రూపాయలతో ఆర్ఓబి బ్రిడ్జి నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నాం

**- 2025 డిసెంబర్ నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం**

**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** నిడదవోలులో 184.74 కోట్ల రూపాయలతో ఆర్ఓబి బ్రిడ్జి నాణ్యత ప్రమాణాలతో నిర్మి స్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవో లులో నిర్మించే ఆర్ఓబి బ్రిడ్జిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మా ట్లాడుతూ 2025 డిసెంబర్ నా టికి నిర్మాణ పనులు వేగవం తంగా పూర్తిచేసే విధంగా చర్య లు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం 20 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, 80 శాతం పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. కెనాల్ నుండి రైతుల కు సాగు నీరు అందించడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులు, రైతులు నవంబర్ మొదటి వా రంలో ఒక సమావేశం ఏర్పా టు చేసుకొని నీటిని ఎప్పుడు నిలుపుదల చేయాలో నిర్ణయిం చు కోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నీటిని నిలుపదల చేసిన తరువాత ఆర్ఓ బి నిర్మాణ పనులు మొ దలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆర్ ఓబి నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. 20 సెంట్లు భూమి ఇంకా భూసేకరణ చే యవలసి ఉందని, రైతులు భూములు ఇవ్వడానికి సుము ఖంగానే ఉన్నారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో నిబం ధనల మేరకు 2025 డిసెంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వ్యాపా రస్తులకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేస్తా మని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూసే విధంగా చర్యలు తీసు కోవా లని అధికారులను మం త్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవ నాలు శాఖ ఈ ఈ, జి రూప్ కుమార్, డి ఈ బి వి. రమణ, ఏ ఈ ఎం శ్రీనివాస్ విజయ్, స్థానిక కౌన్సిలర్, నిడదవోలు పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, పట్ట ణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్, బిజెపి పట్టణ అధ్య క్షులు నీలం రామారావు కూట మి నాయకులు, తదితరులు పాల్గొన్నారు